ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 16 జనవరి, 2025 | పేజీలు : 6

## గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలన

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశానికి మండల ప్రత్యేక అధికారి బి వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ ఈనెల 16 నుండి 20వ తారీకు వరకు గ్రామాలలో క్షేత్ర స్థాయి లో పరిశీలన చేసి 21 తేదీ నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి గ్రామసభలో వాళ్ల పేర్లు చదివి వినిపించి ఆమోదం పొందిన తరువాత వారికి మంజూరు చేసి 26వ తేదీ నుండి పంపిణీ చేయడం జరుగుతుందని ఈ వివరాలు ఇట్టి వివరాలు సమావేశ ములు క్షేత్రస్థాయి అధికారులకు తెలియపరిచారని ఎంపీడీవో సి మున్నయ్య చెప్పారు ఈ కార్యక్రమానికి తాసిల్దార్



బి శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆకలికేకలు!

**గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లను రెవిన్యూకు అటాచ్ చేస్తూ భూ భారతి చట్టానికి అనుబంధంగా విఆర్ఒ, విఆర్ఎలుగా నియమించాలి**

**ప్రజాపక్షం/ మోటకొండూర్:** మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చాలీ చాలనీ వేతనాలతో గత 19 సంవత్సరాలుగా (2006నుండి)పీల్ అసిస్టెంట్లు సుమారు 7600 మంది ఒక పూట తింటూ మరోపూట పస్తులుంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలుండగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో ఏర్పాటు చేస్తున్న భూ భారతి చట్టంకు అనుబంధంగా అర్హతలను బట్టి విఆర్ఒ, విఆర్ఎలుగా నియమించి ఫీల్డ్ అసిస్టెంట్లను రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు అటాచ్ చేసి తమ సేవలు వినియోగించుకోవాలని తెలంగాణా పీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు కోరుతున్నారు. 19 సంవత్సరాలుగా పీల్డ్ అసిస్టెంట్లు గ్రామాలలో రైతుల భూములలో భూమి అభివృద్ధి పనులు చేస్తూ సర్వే నెంబర్ల వారిగా పట్టు సాదించారు. రోజు రోజుకు పేరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, పిల్లల ఫీజులు విపరీతంగా పెరగడంతో దిక్కు తోచని స్థితిలో ఉద్యోగ భద్రత, 4779 జీఓ రద్దు చేయాలని కోరుతూ సమ్మెకు పోతే గత ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు పక్కకు పెట్టి తమ జీవితాలను రోడ్డుపాలు జేసినారని, అప్పటీ ప్రభుత్వ పెద్దలను హైకోర్టు మొట్టికాయలు వేయడంతో గత 2 సంవత్సరాల క్రితం మళ్ళీ విధులలో చేర్చుకోని గాలికి వదిలేసిందని, గత ప్రభుత్వం ఎఫ్ఎల గురించి ఏ మాత్రం పట్టించుకోకపోవడం, కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో ఉద్యోగ భద్రతతో పాటు నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచుతామని చెప్పడంతో గ్రామీణ ప్రాంతాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు వార్ వన్ సైడ్ అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే తమ బతులు మారుతాయేమోనని అధిక మెజారిటీతో గెలిపించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు అయి 13 నెలలు గడుస్తున్నా ఇదిగో పులి అదిగో మేక అన్న చందంగా ఇంత వరకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని ఫీల్డ్ అసి



స్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ సమావేశాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు కూడ మా బిడ్డలే వారిని ఆదుకుంటాం అని అసెంబ్లీ సాక్షిగా మంత్రులు, ముఖ్యమంత్రి ప్రకటించి సంవత్సరం దాటినా ఫీల్డ్ అసిస్టెంట్ల జీ(వి)తాలలో ఎలాంటి మార్పు లేదని రోదిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్ సాఫ్ట్‌వేర్‌తో ప్రతిరోజు 4,5 పని ప్రదేశాలలో పోటోలు తీయడం, కూలీలను మొబలైజేషన్ చేయడం, 7 రకాల రికార్డులు నిర్వహిడం, నర్సరీల నిర్వహణ తదితర పనులతో తక్కువ వేతనంతో ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక అవస్థలు పడుతున్నారని, నూతన గ్రామపంచాయతీలలో కూడ పాతవారే ఇంచార్జీల పేరుతో కొనసాగడంతో అదనపు భారంతో ఎఫ్ఎలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని సమయంలో కొన్ని కొన్ని గ్రామాల్లో సరిగా పనులు జరుగక పని దినాలు నిర్దేశించిన ప్రకారం కాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ల జీత భత్యాలలో కోత విదిస్తూ ఎ, బి1, బి2లు గా గ్రేడ్లుగా విభజించారని, దీంతో అసలే అరకోర జీతం అంటే అందులో ఈ కోతలేమిటని ప్రశ్నిస్తూ ప్రభుత్వ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన 13 నెలల కాలంలో మొక్కని గుడి లేదు, కలవని ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు లేరని అయిన తమ సమస్యలు పరిష్కారం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఐఎన్‌టీయుసి నాయకులపై కోటీ ఆశలు పెట్టుకోని తమ సమస్యలకు పరిష్కారం చూపమని కోరుతున్నారు.

**రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు అటాచ్ చేసి అర్హతలను బట్టి విఆర్ఓ, విఆర్ఎలుగా నియమించాలి...**

తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న భూ భారతి చట్టం పరిధిలోకి ఫీల్డ్ అసిస్టెంట్లను తీసుకొని రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు అనుసంధానం చేస్తూ అర్హతలను బట్టి విఆర్ఓ, విఆర్ఎలు నియమించి ఉపాధి హామీ పథకం పనులతో పాటు రెవిన్యూ డిపార్ట్మెంటు పనులను అప్పజెప్పి తమను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని తెలంగాణా రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు కంకాల సిద్దిరాజు కోరారు.

**రెండు నెలలుగా వెతనాలు లేవు....**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2006లో మొదలైన ఉపాధి హామీ పథకంలో నెలకు రూ.1200 నుండి చేస్తూ 19 సంవత్సరాలు చేసినా ఇంతవరకు ఉద్యోగ భద్రత లేదు. సరియైన వేతనం లేదు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు సైతం నెల నెలా 1తేదీనా వేతనాలు అందిస్తామని చెప్పినప్పటికీ రెండు నెలలుగా వేతనాలు లేక పండుగపూట పస్తుండాల్సిన దుస్థితి ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడ బిఆర్ఎస్ లాగానే ఎఫ్ఎలను పట్టించుకోకపోవడం లేదని, తమకు వెంటనే వేతనాలు అందజేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు బబ్బూరి శంకర్ అన్నారు.

# పకడ్బందీగా పథకాలు

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశం**



**ప్రజాపక్షం/నల్లగొండ :** రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను పక్కా ప్రణాళిక తో గ్రామాలకు వెళ్లాలన్నారు. ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా పథకాల కు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటివి పూర్తి చేయాలని చెప్పారు .ఈ పథకాల పకడ్బందీ అమలు కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా ,జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు . రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలుపై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాలలో సర్వే నంబరు వారిగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించే పనిని చేయాలని ఆదేశించారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు నిర్వహించి ఇలా గుర్తించిన వ్యవసాయా నికి యోగ్యం కాని భూముల చదివి వినిపించి ఆమో దం తీసుకోవాలని. ఈనెల 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో అర్హుల జాబితా ఆమోదం తీసుకుని, ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023 24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా రాష్ట్రస్థాయి నుండి గ్రామసభల నిర్వహణలోపు వస్తుందని, ఆ జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి ఆ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, ఈనెల 26న కనీసం 10 నూతన రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుం దని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.







**సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి**

## పార్వతమ్మ మృతి

వివరాలు మెయిన్‌లో



## ట్యాంక్‌బండ్‌పై పతంగుల పండుగ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్‌పై బుధవారం యామ సంతోష్ ఆధ్వర్యంలో పతంగుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్కుమళ్ళ కృష్ణ, వెంపటి శబరినాథ్‌లు మాట్లాడుతూ సంక్రాంతి అనేది తెలుగువారి పండుగని దీనిలో భాగంగా పతంకుల ఎగురవేసేందుకు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బతి వేణుమాధవ్, ప్రవీణ్, కలకోట్ల లక్ష్మ య్య, విద్యాసాగర్, గుమ్మడవెల్లి శ్యాంసుందర్, గుండా శ్రీధర్ పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌చేస్తే చర్యలు




**ప్రజాపక్షం/కోదాడ:** సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కోదాడ పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు వేగంగా నడుపుతూ ప్రాణాలు పోగొట్టుకోవద్దని, రహదారి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్‌లు రద్దు చేసి, వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండాలి



**ప్రజాపక్షం/కోదాడ:** పండ్ల వ్యాపారస్తులంతా ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బషీర్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని కౌన్సిలర్ షమ్మి ఉల్లాతో కలిసి సంఘ సభ్యురాలు కుమార్తె వివాహం సందర్భంగా సంఘ నిధి నుండి 5000 వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, సుభాని, జాని, జిలానీ, సలీమా తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి చిల్లా దర్గా ఉత్సవాలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని మౌలాలి చిల్లా దర్గా ఉత్సవాలు ఈనెల 17 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్లు దర్గా ముజావర్ జాని పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న గంధం ఊరేగింపు, 18న ఉర్సు ఉత్సవాలు, 19న దీపా రాధన మూడు రోజులపాటు ఉర్సు ఉత్సవాల నిర్వహణ జరుగుతుందని, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# సిసికెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టే అవకాశం ఉందని ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు. మండలంలోని సిరిపరం గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు ట్రాక్టర్ యూనియన్ తరుపు బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లయ్య మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడ్తాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. సీసీ కెమెరాలను బహూకరించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మోటె మల్లయ్య, ఉపాధ్యక్షుడు గండికోట ఐలయ్య, కన్వీనర్ సంతోష్‌రెడ్డి, సభ్యులు సత్తయ్య, యాదయ్య, లింగస్వామి, పరమేష్, కృష్ణ పాల్గొన్నారు.

# పంటపొలాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** పంట పొలాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులనుకఠినంగా శిక్షించాలని వట్టే అచ్చి రెడ్డి పలువురు రాజకీయ నాయకులతో కలిసి పిటిషన్ దాఖలు చేశారు.మండలంలోని శెట్టి పాలెం గ్రామానికి చెందిన వట్టే అచ్చిరెడ్డి వారి తాతల కాలం నుండి వారి ఆధీనంలో ఉన్న ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమిని గత రాత్రి పగడాల రమేష్, గమయ్యలు ఎలాంటి సమాచారం లేకుండా వరి నాటు పెట్టిన పొలాన్ని ట్రాక్టర్ తో దున్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారని బుధవారం వేములపల్లి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశారు.అనంతరం గ్రామంలోని పలువురు పెద్ద మనుషులు మాట్లాడుతూ శెట్టిపాలెం గ్రామ శివారులోని 28వ సర్వే నెంబర్లు ఉన్న ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమి తాతల కాలం నుండి అచ్చి రెడ్డి కుటుంబ సభ్యులే అనుభవిస్తూ పసుపు కుంకుమల కింద తన కూతురుకు ఇచ్చారని అది ఎలాంటి బంజరు భూమి కాదని వారి సొంత పొలం అని అన్నారు, తమ పొలంలోకి పోయి వరి పంటను నాశనం చేసిన వ్యక్తులపై కఠినంగా చర్య తీసుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కట్ట మల్లేష్ గౌడ్,సుధాకర్ రెడ్డి,కాట్రగడ్డ గోపాలరావు,కంచర్ల వెంకటరెడ్డి,బుసి రెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి



**ప్రజాపక్షం/ నాంపల్లి:** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు పుష్పక నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని చట్టంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్లో జరిగే వెయ్యి గొంతులులక్ష డప్పులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బుసిపాక రణవీర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు బుసిపాక ఏడుకొండలు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఉంటుందని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకోవచ్చు అని తీర్పునిస్తే తెలంగాణ రాష్టంలో అమలు చేయకుండా కాలయాపన చేస్తునందుకు వెయ్యి గొంతులు లక్ష డప్పులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శనకు ప్రతి ఇంటికి తాళం పెట్టి మన ఇంటిల్లో అందరు సక్కకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకోవాలి మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారు బుసిపాక లక్ష్మయ్య మాదిగ, అధికార ప్రతినిధి జోగు యాదయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి నారపాక విజయ్, ఎంఎస్ పి మండల అధ్యక్షుడు కొండ్రపల్లి సురేష్ మాదిగ, శివ, మహేష్ మండల మాదిగ నాయకులు పాల్గొన్నారు.

## రైతులందరూ అందుబాటులో ఉండాలి

**ప్రజాపక్షం/ వేములపల్లి:** రైతు భరోసా ఈ నెల 16 నుండి 19 వరకు ఆయా గ్రామాలలో సర్వే చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి రమావత్ కిషోర్ అన్నారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుండి 19 వరకు సంబంధిత అధికారులు గ్రామాలలో రైతు భరోసా సర్వే చేయడం జరుగుతుందని రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నితిన్ నాయక్ మల్బూర్ పాల్గొన్నారు.





## సిఎంకు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దావోస్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకోని తిరిగి రావాలని ఆకాంక్షించారు.



## కామ్రేడ్ కుమారస్వామి గౌడ్ వర్ధంతి

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కామ్రేడ్ కుమార స్వామిగౌడ్ స్మారక స్థూపం వద్ద సీపీఎం గ్రామ కార్యదర్శి మంత్రి నర్సింహులు అధ్యక్షతన నిర్వహించిన 33వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ భూస్వాములు,పెత్తందార్లకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి పేద ప్రజల కోసం రైతు కూలీలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ సందర్భంగా కళాకారులు ఆయనపై పాడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఎరుకల లింగమ్మ, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, నాయకులు కొక్కొండ లింగయ్య, ఎండీ జహంగీర్, దార్ల దుర్గయ్య, జెరిపోతుల కరుణాకర్, చంద్రయ్య, దేవరుప్పల మల్లేశం పాల్గొన్నారు.

## గంధమల్ల కుమ్మర సంఘం గ్రామ అధ్యక్షుడిగా మల్లేష్



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తుర్కపల్లి మండలంలోని గంధ మల్ల గ్రామంలో బుధవారం కుమ్మర సంఘం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగాయపల్లి మల్లేష్‌ను గంధ మల్ల కుమ్మర సంఘం గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనను గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు, కుమ్మర సంఘానికి నాగాయపల్లి మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా ఆలేటి కిష్టయ్య, ఆలేటి బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా నాగాయపల్లి బిక్షపతి, కోశాధికారిగా నాగాయపల్లి వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి పాదపూజతో పుట్టిన రోజు వేడుకలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 75 ఏండ్ల వయస్సులో ఉన్న తమ తల్లికి పాదాలు కడిగి పూలతో పూజించి పుట్టనరోజు వేడుకలు జరుపుతూ నేటి తరం యువతకు తల్లిదండ్రుల గొప్పతనాన్ని చాటి చెబుతున్నారు మిర్యాలగూడకు చెందిన చిన్నం రమేష్ కుటుంబసభ్యులు. పట్టణంలోని కేశవనగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆర్ఎంపీ వైద్యుడు చిన్నం రమేష్ సమత దంపతులు ఐదేళ్లుగా ప్రతి ఏటా తన తల్లి చిన్నం తులసమ్మ పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా జరుపుతున్నారు. ప్రతి ఏటా సంక్రాంతి రోజు తమ సోదరీమణులు వాణి, భవాని, జ్యోతి కుటుంబసభ్యులందరు ఒకచోట చేరి తల్లిపాదాలు కడిగి పూలతో పూజిస్తూ తమ పిల్లలందరితో పూజ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తల్లికి పాదపూజ కార్యక్రమాన్ని కేశవ్‌నగర్ వాసులు అంతా ఆసక్తిగా తిలకించారు.



# ఘనంగా ముగ్గుల పోటీలు





**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రంగులతో రంగవల్లులను తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు 1వ, 2వ, 3వ బహుమతులు కాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు చీరను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ వార్డు మెంబర్లు పల్లెపాటి బాలమణి, గంజి సందీప్ కుమార్, పండుగ కిరణ్, రాంపల్లి అరుణ్ కుమార్ , వరిగంటి రమేష్ గౌడ్, బొమ్మరపు బాల్ రాజు, యస్‌కే యాకుబ్, యస్‌కే హైమద్, గ్రామ సెక్రటరీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బండకొత్తపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీలు, క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం ఆలేరు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్ బహుమతులను అందజేయడం జరిగింది.

## నితిన్ గౌడ్ అరుదైన రికార్డు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రతిఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వెంకిర్యాల గ్రామంలో విపి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చారు. 37 బంతుల్లో 106 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి జట్టు గెలుపు కోసం కృషి చేశారు. ఈ టోర్నమెంట్‌లో మొట్టమొదటి సారిగా సెంచరీ చేయడం పట్ల గ్రామస్తులు నితిన్ గౌడ్‌ను శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణానికి చెందిన నాగులపాటి నరసింహారావు మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఉన్నత పాఠశాలలో 1999/2000 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి స్నేహితులు బుధవారం నరసింహారావు కుటుంబసభ్యులను పరామర్శించి రూ.1.25లక్షల ఎల్‌ఐసీ బాండ్‌ను, నిత్యావసర సరుకులను కుటుంబసభ్యులకు అందించారు. ప్రభాకర్, లోకేష్, ప్రకాశ్, నాగేందర్, సంతోష్, విజయ్, ప్రవీణ్, పరమేష్, శ్రీనివాస్ ఉన్నారు.



## భూమిలేని నిరుపేదలందరికీ కూలిబంధు రూ. 12 వేలు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కూలి బంధు పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 12,000 వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ అన్నారు. భూమిలేని పేదలను కూలీలను గుర్తించటానికి గ్రామ సభలు ఏర్పాటు చేయాలని, గ్రామ సభల్లో భూమిలేని వ్యవసాయ కూలీలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాన్ని అమలు చేయాలని అదేవిధంగా ఉపాధి హామీ పని కార్డుకు కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనిచేయాలని లింకు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇంకా రాష్ట్రంలో 30 నుండి 40 శాతం మందికి ఉపాధి హామీ కార్డులు లేవని ఉపాధి హామీ కార్డుకు బందుకు లింకు పెట్టడం ద్వారా అనేక మంది భూమిలేని నిరుపేద కూలీలు తీవ్రంగా నష్టపోతారని దండు ఆదినారాయణ వివరించారు. భూమిలేని కూలీలను గుర్తించడానికి ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం ద్వారా కూలీలను గుర్తించే ప్రతి కుటుంబానికి 12,000 ఇవ్వాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ ఐదు నుండి పది ఎకరాలు ఉన్నవారికి సైతం ఉపాధి హామీ కార్డులు ఉన్నాయని వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత వారు కూడా ఉపాధి హామీ పనికి పోతున్నారని కాబట్టి ఉపాధి హామీ కార్డుకు దీన్ని లింకు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో ఇంకా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు వేలాది మంది ఉన్నారని పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు కావడం లేదని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రాంతాల్లో సైతం వ్యవసాయ కూలీలను వార్డుల వారీగా గ్రామసభ నిర్వహించి భూమి లేని వ్యవసాయకూలీలను గుర్తించి వారందరికీ కూలి బంధు పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కూలి బందు పథకం విధివిధానాలపై వ్యవసాయ కూలీ సంఘాల ప్రతినిధులతో చర్చించి విధివిధానాలను ఖరారు చేయాలని తద్వారా భూమి లేని కూలీలను గుర్తించి వారందరికీ కూలి బంధు పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇచ్చి కూలీలు ఆదుకోవాలని దండు ఆదినారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వాలీబాల్ పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండల పరిధిలోని చిమ్మపుడి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. బుధవారం ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలు, ఆన్‌లైన్ క్రీడలకు బానిసలు కాకుండా క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం తీసుకు వచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాలని వారు కోరారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ నేటి యువత టెక్నాలజీ యుగంలో ఆన్‌లైన్ క్రీడలకు ఆకర్షితులై శారీరక, మానసిక ఉల్లాసాన్ని కోల్పోతున్నారన్నారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ,



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు షేక్ బషీరుద్దీన్, ప్రవీణ్, సిపిఐ శాఖ కార్యదర్శి ప్రొద్దుటూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు జోనెబోయిన పాపయ్య, కిసాన్ సెల్ నాయకులు నర్సిరెడ్డి, జనసేన నాయకులు స్రవంత్ కన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్, తూము సత్యనారాయణ, బోడపట్ల శ్రీను, గణేష్, వీరబాబు, వినోద్, నవీన్, నజీర్, సమీర్, సురేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపటపల్లిలో ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలను అత్యంత వేడుకగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలతో పాటు చుట్టు పక్కల గ్రామాల మహిళలు కూడా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలు ప్రతిభింభించేలా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రకృతి పండుగ సంక్రాంతిని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. విజేతలకు కూరాకుల గోపితో పాటు పలువురు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుంపటి నగేష్, అప్పని శంకర్, లక్ష్మి నారాయణ, ఉయ్యూరు లక్ష్మ య్య, పావురాల ఉషాబాబు, పర్వత సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్త సురేందర్‌రెడ్డి మృతి

### -సిపిఐ నేతల నివాళి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** సిపిఐ కార్యకర్త, ఏఐవైఎఫ్ నాయకులు వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి (33) తీవ్ర అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి సిపిఐ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. తండ్రి శ్రీనివాస రెడ్డి పార్టీ నాయకునిగా ఉన్నారు. రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైన సురేందర్‌రెడ్డి ఖమ్మంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతునికి భార్య, సోదరుడు, తల్లిదండ్రులు ఉన్నారు. సురేందర్‌రెడ్డి మృతివార్త తెలిసిన వెంటనే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, మండల నాయకులు మోదుగు చిన్న వెంకటి, అచ్చన శ్రీనివాసరావు, కొనకంచి రామారావు, వేమిరెడ్డి రాంరెడ్డి, గూడురు నర్సిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సురేందర్‌రెడ్డి కుటుంబాన్ని ఓదార్చారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన భట్టి



**ప్రజాపక్షం/చింతకాని :** నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం నాగులవంచ పరామర్శించారు. వీరభద్రం కు ఇటీవలే బ్రెయిన్ సర్జరీ చేయించుకుని ఇంటికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా భట్టీ నాగులవంచ లో వీరభద్రం నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు.వారి కుటుంబ యోగక్షామలను అడిగి తెలుసుకుని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,మండలపార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు,చింతకాని సహకార సంఘం డైరక్టర్ కిలారి మనోహర్‌బాబు,నాయకులు ముత్తినేని వెంకటేశ్వర్లు,లింగం రాంబాబు,నారగాని శ్రీనివాసరావు,యూత్ కాంగ్రెస్ నాయకులు అంబటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/చింతకాని :** నేటి సమాజంలో సంస్కృతీ సాంప్రదాయలను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చింతకాని సాగు నీటి సంఘం మాజీ అధ్యక్షులు కిలారి జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతకాని రామాలయం సెంటర్ లో కిలారి జగన్‌మోహన్‌రావు దంపతులు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు సముచిత స్థానం ఉందని మహిళలకు వడ్డీ లేని రుణాలు అందుతున్నాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిలారి సరోజిని, మాజీ ఉపసర్పంచ్ కిలారి వేణుగోపాల్, చింతకాని సహకారసంఘం డైరక్టర్ కిలారి మనోహర్, మాజీ ఎంపీటీసీ రాంబాబు, నాయకులు రహమతుల్లా, ధర్మపురి విజయలక్ష్మి, కోలా నాగేశ్వరరావు, చింతల సైదులు, రత్నాకర్, నారపోగు రామకృష్ణ , మోహన్‌రావు, బండి వెంకటేశ్వర్లు, జానీమియా, సీపీఎం నాయకులు గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



**ప్రజాపక్షం/బోనకల్:** ప్రభుత్వం అందించే పథకాలన్నీ అర్హులైన పేదలందిరికీ అందిస్తామని అని శెట్టి తహసీల్ధార్ పున్నంచందర్, ఎంపిడిఓ రురావత్ రమాదేవిలు తెలిపారు. మండలంలో రైతువేదికలో లబ్దిదారుల ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని అన్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తు వారికి ఈ నెల పదిహేను నుండి ఇరవై వరకు పరిశీలన జరగుతుందని తెలిపారు. అనంతరం నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం పరిశీలన తర్వాత ఈ నెల ఇరవైఆరున ఎంపిక చేసిన లబ్దిదారుల వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిఓ వివిఎస్ శాస్త్రి, మిట్టపల్లి రవికుమార్,బిఉపేందర్, ఆర్ఐ లక్ష్మణ్, ఏపిఎం కట్టా సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### జగ్జిత్‌సింగ్ డల్లేవాల్‌కు మద్దతుగా...

# గొల్లెనపాడులో సామూహిక రైతుదీక్ష



ప్రజాపక్షం/వైరా: చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 50 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతునేత జగ్జిత్‌సింగ్‌దల్లేవాల్‌కు మద్దతుగా వైరా మండల గొల్లెనపాడులో సామూహిక రైతుదీక్ష నిర్వహించారు. జగ్జిత్‌సింగ్ డల్లేవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే అందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అన్నారు. బుధశారం వైరా మండలం గొల్లెనపాడులో సామూహిక రైతుదీక్ష ప్రారంఇంచి ప్రసంగించారు. బొంతు రాంబాబు, కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలని, రైతులు పండించిన పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీలో 50 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలంగా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభంలో ఉన్నారని అన్నారు. గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదు అన్నారు. మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధానపత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వలన ప్రైవేటు వ్యవసాయ మార్కెట్లకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు దివాళా తీసే అవకాశం ఉందని అన్నారు. పంజాబ్, హర్యానా రైతులు ఆదోళన పోరాటం కేవలం ఆ ప్రాంత రైతులు కోసం కాదని, దేశవ్యాప్త రైతులు ప్రయోజనం ఉందని, గ్రామగ్రామాన జగ్జిత్‌సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పెరుగుతున్న పెట్టుబడులకు సమాన స్థాయిలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు పెరగకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్ష కార్యదర్శు ఆళ్ళ శ్రీనివాసరావు, వెంపటి రాజా, చంద్ర ప్రసాద్, చంద్ర రామ్, రాజేంద్రప్రసాద్, ఆళ్ళ రాంబాబు, వెంపటి వెంకట్రావు, నల్లమోతు రాజాబాబు, అమరనేని సాంబశివరావు, కంచర్ల శ్రీనివాసరరావు, బలబంతుల కృష్ణ, చంద్ర నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## సంక్రాంతి రోజు రోడ్డు ప్రమాదం



**-ఆగి ఉన్న బైక్‌ని ఢీ కొట్టిన కారు**
**-ఆపకుండా వెళ్లిపోయిన కారు**
**-ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**

ప్రజాపక్షం/పెనుబల్లి: సంక్రాంతి పండుగ రోజు పార్థసారథి పురంలో విషాదం నెలకొంది. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సంక్రాంతి పండుగ పూట వారి కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పెనుబల్లి మండలం రంగారావు బంజర గ్రామంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న బైక్ ని కారు అతి వేగంగా ఢీ కొట్టడంతో బైక్ కొంత దూరంలో పడిపోయింది. బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు దూరంలో రోడ్డుపై ఎగిసి పడ్డారు. బైక్ పై ఉన్న కీసర రాజారావు (34) మృతి చెందగా మరో వ్యక్తి కుంజ మహేష్ తీవ్ర గాయాలయ్యాయి. ఇరువురు పార్దసారథి పురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మరో బైక్ పై ప్రయాణిస్తున్న మృతుడి తమ్ముడు నరసింహారావు స్థానికుల సహాయంతో అంబులెన్స్ లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అప్పటికే కీసర రాజారావు మృతి చెందినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మహేష్‌ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ఘటనపై మృతుని తమ్ముడు నరసింహారావు ఫిర్యాదు చేయడంతో ఎస్ ఐ కే. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సంక్షేమ పథకాల అమలుపై అధికారులు సమీక్ష





ప్రజాపక్షం/వైరా: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్‌కార్డుల జారీ అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ళు పథకం గురించి మండలస్థాయిలో గ్రామ పంచాయతీ సెక్రటరీలకు, మండల రెవెన్యూ అధికారులకు, మండల వ్యవసాయశాఖ అధికారులకు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి వైరా రైతువేదిక నందు పథకాల అమలు గురించి మండల ప్రత్యేక అధికారి కస్తాల సత్యనారాయణ, మండల తహశీల్దార్ శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ప్రభుత్వం అమలు చేయనున్న పై నాలుగు పథకాల అమలు గురించి వీటి యొక్క విధివిధానాలు గురించి వివరించడం జరిగింది. ఈ నెల16 నుండి 20 వరకు గ్రామస్థాయిలో సర్వే చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈ నెల21నుంచి24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, మండల ప్రజాపరిషత్ అధికారి సరస్వతి, అదేవిధంగా మున్సిపాల్ కమీషనర్ వేణు, ఏపివో అనురాధ, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు, వెంకటనర్సయ్య, వాసంతి, కీర్తి, రాజేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ఐకెపి సిబ్బంది, మున్సిపాల్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

ప్రజాపక్షం/ అశ్వారావుపేట : అశ్వారావుపేట పట్టణం, మండలంలో సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. భోగి సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తెల్లవారుజామునే బోగిమంటలు వేసి చెడు తొలిగిపోయి మంచి జరగాలని కోరుకుంటూ వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా కొత్త వంటకాలు, బంధువుల మధ్య ఆనందోత్సవాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రాకు సరిహద్దుగా ఉన్న అశ్వారావుపేట ప్రాంతం నుండి పెద్ద ఎత్తున పందెంరాయుళ్ళు ఆంధ్రాలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కోడి పందాల స్థావరాలకు వెళ్లి పందాళ్లు కాయటంతో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయి.

## ఘనంగా మాయావతి పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/జూలూరుపాడు: మండల కేంద్రమైన జూలూరుపాడులో బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి మాయావతి 69వ పుట్టినరోజు వేడుకలు బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, మహిళా అధ్యక్షురాలు భోగ లలిత ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి మాయావతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా తన సేవలు అందించి బహుజన ప్రజలు చైతన్యవంతులు కావాలని, వారు ఒకరిపై ఆధారపడకుండా వారి కాళ్లపై వారు నిలబడాలని, పేదలకు భూములు పంచి వ్యవసాయం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని ఆశించిన గొప్ప మహిళ బెహన్జి కుమారి మాయావతి అని, అదేవిధంగా తను పెళ్లి చేసుకోకుండా ప్రజలకే సేవలందిస్తానని శపథం చేసి పెళ్లి చేసుకోకుండా ప్రజల సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహిళ మాయావతి అని వారన్నారు. అలాంటి మహిళ పుట్టినరోజు వేడుకలు జూలూరుపాడు మండలంలో జరపటం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బి ఎస్ పి మహిళా కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గోవిందా హరి గోవిందా ముగ్గు




ప్రజాపక్షం/ మధిర : సంక్రాంతి సందర్భంగా మధిరలో గోవిందా మరి గోవిందా అంటూ ఇంటి ముందు వేసిన ముగ్గు పట్టణంలోని ఎంతోమందిని ఆకట్టుకుంది. అఖిల భవాని అనే మహిళ ఈ ముగ్గును ఎంతో ఓపికతో సుందరంగా వైభవంగా తిరపతి వెంకటేశ్వరస్వామిని కళ్లకు కట్టినట్లుగా ముగ్గును తీర్చిదిద్దడం జరిగింది. అఖిల భవాని ఇంటి ముందు వేసిన ముగ్గు ప్రతినోట దావనంగా వ్యాప్తించడంతో పెద్ద ఎత్తున ముగ్గును చూసేందుకు ప్రజలు కదలివచ్చారు.

## 120 రకాలతో కొత్త అల్లుడికి భోజనం



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ 12వ వార్డు బాలాజి జ్యూయలరీ షాప్ నిర్వాహకులు నందిగామ భాస్కర్‌రావు, సుజాత దంపతుల కూతురు, మధుశ్రీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సుధాపల్లి గ్రామానికి చెందిన కొనకొల్ల సందీప్‌తో వివాహం జరిగింది. సంక్రాంతి పండుగకు కొత్త అల్లుడు సందీప్ కూతురు మధుశ్రీ వైరా వచ్చారు. 120 రకరకాల స్వీట్లు వంటకాలను తయారు చేసి అల్లుడికి కూతురికి వడ్డించారు. ఈ సందర్భంగా నందిగామ భాస్కర్‌రావు, సుజాత దంపతులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు అల్లుడు కూతురుని ఆనందపరిచేందుకు 120 రకాల వంటకాలను తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతిఒక్కరూ ఆనందంతో గడపాలని కోరారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలం లాలుతండా పంచాయతీ నందు సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటంతో సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ముత్యాల ముగ్గులు, సంక్రాంతి పండుగ ద్వారా మన సంప్రదాయాలను పునరుద్ధరించడంతో పాటు ప్రజలమధ్య ఆనందం పంచేందుకు ఈ పోటీలు దోహదపడతాయని తెలిపారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో ముగ్గుల పోటీలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, జిల్లా సమితి సభ్యుడు వంగా వెంకట్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సపావత్ రవి, వాంకుడోత్ భీముడు, మాలోతు నరసింహ, రవి, సక్రు, శ్రీను, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతలపూడి వెంకటేశ్వరరావు, గద్దె నీరజ జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయి బాబా మందిరంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, గద్దె నీరజ వేడుకలను సభ్యుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వైరా లయన్స్‌క్లబ్ మహిళ కోఆర్డినేటర్ గద్దె నీరజ జన్మదిన పురస్కరించుకొని ఆమె సహకారంతో మిట్టపల్లి లక్ష్మి అనే మహిళకు కుట్టుమిషన్‌ను అందించారు. మధ్యాహ్నం 12గంటలకు వైరా మండలం గొల్లపూడి గ్రామంలో వృద్ధుల ఆశ్రమంలో కొణతాల పల్లి సుజిత్ మామ అయిన కీర్తిశేషులు బొజ్జ మురళీకృష్ణ జయంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయి బాబా మందిరంలో జరిగిన ఇరువురి పుట్టినరోజు వేడుకలకు లయన్స్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సభ్యులందరూ తమ తమ పుట్టినరోజులు పెళ్లిరోజులను సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించాలని, తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, కె.సరిత, పి.శ్రావణి, పి.జిజేష, విష్ణువర్ధన్‌రావు, కొల్లా రాంబాబు, కొణతాలపల్లి సుజిత్ మౌనిక, సజిత, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు మద్దతు ధర కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను అరికట్టాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆరు నూరు మధు అన్నారు. మండల పరిధిలోని కాకరవాయిలో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర మద్దతు ధర కల్పించి రైతులు ఆదుకోవాలని, రెండు లక్షలు రుణమాఫీ కాని వారికి వెంటనే రుణమాఫీ అందించాలని, మార్కెట్లో దళారీ వ్యవస్థను అరికట్టాలని, రైతులే పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా మిర్చి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గత సంవత్సరం 25000 పలికిన మిర్చి ధర ఇప్పుడు 12, 13 వేలు ఉందని దీని అంతటి కారణం మార్కెట్లో దళారీ వ్యవస్థ రాజ్యమేలుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతుల వద్ద దళారులు కమిషన్లు వసూలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి, మండల కార్యదర్శి గోరపాటి రమేష్, జిల్లా నాయకులు విప్లవ కుమార్, ఐ.వెంకన్న, గొర్రెపాటి వీరస్వామి, గడ్డం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు అచ్చా ఉప్పలయ్య, విజయ్, బ్రహ్మచారి, పట్టాభి, షబ్బీర్ మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికకు కమిటీల ఏర్పాటు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరామ్మ ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హుల ఎంపికకు సంబంధించి గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో యం.యర్రయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. పంచాయతీ రాజ్, రెవిన్యూ శాఖ, వ్యవసాయ శాఖ సిబ్బంది సిబ్బంది లతో ఏర్పాటు చేసిన కమిటి లు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హుల జాబితాను తయారు చేయాలన్నారు. పథకాల అమలకు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ నెల 16 నుంచి 19వరకు గ్రామాల్లో క్షేత్ర పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం పథకాల ఎంపిక ప్రక్రియపై ఈ నెల 21 నుంచి 24వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా ను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, తహశీల్దార్ మాణిక్యారావు, మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు, మండలం వ్యవసాయ అధికారిని యం. రాధా, సివిల్ సప్లై ఆర్ఐ నరేష్, ఐకేపీ, సిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## భోగి పళ్ళు కార్యక్రమంలో రేచర్ల మోక్షితకి ఆశీర్వాదం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీని 12వ వార్డు రేచర్ల బజార్‌లో సంక్రాంతి సందర్భంగా రేచర్ల శ్రీకాంత్, మౌళిక దంపతుల కుమారుడు చిన్నారి రేచర్ల మోక్షితకి బోగి పండ్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మోక్షితను రేగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. సంక్రాంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వైభవంగా పులిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లపూడి గ్రామ సమీపంలో పులిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు జరిగిన కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల పట్ల కృపాకటాక్షం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి శక్తిని ప్రసాదించాలని స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల హరినాథ్, షేక్ సైదా, సూరంపల్లి రామారావు, పమ్మి అశోక్, ఫణితి శ్రీను, పల్లపు కొండలు, మేడూరి రామారావు, మిట్టపల్లి సతీష్, పెండ్యాల కోటేశ్వరరావు, గూడపాటి చిట్టి, శీలం నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, డ్వాక్రా మహిళలు,ఆలయ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వేపకుంట్లలో ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా రఘునాథపాలెం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ), ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి బొడ్డు వందన, ద్వితీయ బహుమతి రమ్య, తృతీయ బహుమతి శీలం శ్రావణి గెలుపొందారు. కుర్చీల ఆటలో ప్రథమ బహుమతి బాలిన కృష్ణవేణి, ద్వితీయ బహుమతి లేళ్ల ప్రమీల, కన్సోలేషన్ బహుమతులు బాస దివ్య, లేళ్ల సుస్మిత, స్వాతి లు గెలపొందారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి, జిల్లా కార్యదర్శి ఆవుల మంతాయి, సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి ఝూన్సీ, నాయకులు ఎం. రామనాథం, కూరాకుల నర్సయ్య, వీరబాబు, ఎం.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు.

